PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :204 | పేజీలు : 8 | వెల రూ.5 | ఆదివారం 16.08.2026


ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
70326 93467
WANTED REPORTERS





# వికాసమే లక్ష్యం.. సంక్షేమమే మార్గం!



## విధ్వంసం నుంచి అభివృద్ధి బాటలో తెలంగాణ

- దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం
- సంక్షేమాన్ని కేవలం ఆర్థిక లెక్కలతో చూడం..
- పేదల పట్ల బాధ్యతతో పనిచేస్తున్నాం
- రైతు సంక్షేమమే ప్రగతికి పునాది
- కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- గోల్కొండలో జాతీయ జెండా ఎగురవేసిన సీఎం రేవంత్

భాగ్యనగరంలోని చారిత్రక గోల్కొండ కోటలో తెలంగాణ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కోటపై తొలిసారిగా 'వందేమాతరం' గీతాలాపనతో ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు సీఎం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశభక్తి, పరస్పర గౌరవాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని శాంతియుత, సౌభ్రాతృత్వ భారతదేశ నిర్మాణమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. హైదరాబాద్, ప్రభాత సూర్యుడు



**అహింసతోనే విజయాన్ని సాధించవచ్చు**

ప్రపంచ చరిత్రలోనే ఆయుధాలు లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని రేవంత్‌రెడ్డి అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ ప్రపంచానికి నిరూపించారని పేర్కొన్నారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని, హరిత, శ్వేత, నీలి విప్లవాలతో దేశ సమగ్ర అభివృద్ధికి నాటి ప్రభుత్వాలు కృషి చేశాయని గుర్తుచేశారు.

**స్వేచ్ఛే జీవనానికి ఆధారం**

స్వేచ్ఛే జీవనానికి ఆధారమని, దానికి వెలకట్టలేమని మహాత్మాగాంధీ చెప్పిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛాయుత పాలన అందిస్తూ.. విధ్వంసకర పాలన నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 32 నెలల్లో దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.

**మానవీయతే సంక్షేమానికి పునాది**

సంక్షేమాన్ని కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. సంక్షేమంలో మానవీయత, పేదల పట్ల బాధ్యత, వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపన ఉన్నాయని పేర్కొన్నారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు. 32 నెలల ప్రభుత్వ కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని తెలిపారు.తెలంగాణ తలసరి ఆదాయం పెరగడమే ఇందుకు నిదర్శనమని సీఎం చెప్పారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని వెల్లడించారు.

**రైతు బాగుంటే.. రాష్ట్రం బాగుంటుంది**

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రగతికి పునాది అని రేవంత్‌రెడ్డి అన్నారు. రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. హామీ మేరకు రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని, రైతుభరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించామని వెల్లడించారు. వరి సాగులో పంజాబ్‌ను అధిగమించి తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందని సీఎం పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలోనూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డులు సృష్టించిందన్నారు.

**కోటి మంది ఆడబిడ్డలు.. కోటీశ్వరులు**

మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. కులగణన నిర్వహించి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. గిగ్ కార్మికుల సంక్షేమానికి దేశంలోనే ఆదర్శవంతమైన చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. సినీ కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేశామని, వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణలో ఉద్యోగుల బాధ్యతను నిర్దేశించే ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు.

**సమానత్వం.. సంక్షేమం.. అభివృద్ధి**


కుల, మత భేదాలకు అతీతంగా ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలను నిర్మిస్తున్నామని సీఎం చెప్పారు. కల్యాణలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్ల మేర ఆర్థిక సాయం అందిస్తున్నామని వెల్లడించారు.సమానత్వం, సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ తెలంగాణను ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఎర్రకోటలో తొలిసారి పూర్తిగా వందేమాతరం గేయం..



ఢిల్లీ, ప్రభాత సూర్యుడుదేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎర్రకోటపై ప్రధాని మోదీ జాతీయ జెండా ఎగురవేశారు. ఇదే సమయంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు.దేశ చరిత్రలో ఎర్రకోటపై వందేమాతరం గేయాన్ని పూర్తిగా ఆలపించడం ఇదే ప్రథమం. అనంతరం జాతీయ గీతం 'జన గణ మన'ను ఆలపించారు. ఆ సమయంలో భారత వాయుసేన చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. ఒక హెలికాప్టర్ జాతీయ జెండాను.. మరొకటి 'వందేమాతరం' అని రాసి ఉన్న పతకాన్ని తీసుకెళ్లి.. ఆకాశంలో కనువిందు చేశాయి.'వందేమాతరం' గేయానికి 150 ఏళ్లు పూర్తైన సందర్భంగా గతేడాది నవంబర్ 7 నుంచి ఏడాది పాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతోన్నాయి. ఈ క్రమంలోనే జాతీయ గీతం 'జన గణ మన'తో పాటు వందేమాతరానికి కేంద్ర ప్రభుత్వం సమాన హోదా కల్పిస్తూ చట్టం చేసింది. ఈ చట్టం ప్రకారం.. 'వందేమాతరం'ని అవమానించినా, ఆలపిస్తున్న సమయంలో ఆటంకం కలిగించినా చట్టరీత్యా నేరంగా పరిగణిస్తారు. 'వందేమాతరం' గేయాన్ని మొదటిసారిగా 1896లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఆలపించారు.

## ప్రజల అవసరాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం: భట్టి



ఖమ్మం, ప్రభాత సూర్యుడు తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

## బాటసింగారం పండ్ల మార్కెట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్ – ప్రభాత సూర్యుడు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశభక్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, అధికారులు, వర్తకులు, రైతులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగోల్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్ద అంబర్ పేట్ – ప్రభాత సూర్యుడు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద అంబర్ పేట్ లోని నాగోల్ సర్కిల్ కార్యాలయం ఆవరణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగోల్ డిప్యూటీ కమిషనర్ ఎం సంపత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు కె. నర్సింహులు, ఎం. మహేందర్, బి. కిరణ్ కుమార్, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నాగోల్ – ప్రభాత సూర్యుడు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్‌లో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సాధనలో మహనీయుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శివ, నాగప్రసాద్, రమేష్, దశరథ్, సూర్యనాయక్, ఉమా, మమత, ఏఎస్ఐ జంగయ్యతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రముఖులు అనంతుల రాజారెడ్డి, సీతారాములుపల్లె, బి. దనంజయ్ గౌడ్, ఈంద్రాల రమేష్ గౌడ్, బి. కుమార్ గౌడ్, చెరుకు ప్రవీణ్ గౌడ్, మధు, సాయి, నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

పెద్ద అంబర్‌పేట్ – ప్రభాత సూర్యుడుమల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద అంబర్‌పేట్ డివిజన్ పసుమాములలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అబ్దుల్లాపూర్‌మెట్ మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు గూడెపు జగన్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్‌గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని తెలిపారు. దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య ఫలాలు పూర్తిస్థాయిలో అందే వరకు యువత ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మహనీయులను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. త్వరలో క్రాంతి యువజన సంఘానికి నూతన కమిటీని ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెవుల హరిశంకర్, పసుమాముల మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు జోర్క నరహరి, రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కార్యవర్గ సభ్యుడు దర్శనం జంగయ్య, యువజన సంఘం సభ్యులు పిల్లికండ్ల జాను, గూడెపు సురేష్, సాయికృష్ణ, ప్రజ్వల్ గౌడ్, ఉజ్వల్ గౌడ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# బడంగ్‌పేట్ సర్కిల్‌లో కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

బడంగ్‌పేట్ – ప్రభాత సూర్యుడు జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వి. నమ్మయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సెక్షన్ హెడ్‌లు, రెగ్యులర్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నమ్మయ్య మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు...



# అబ్దుల్లాపూర్‌మెట్ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు ఉత్తమ సేవా పురస్కారం




రంగారెడ్డి – ప్రభాత సూర్యుడు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు ఉత్తమ పంచాయతీ కార్యదర్శి పురస్కారం లభించింది. కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు, పురస్కారాలను అందజేశారు. ఇందులో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ తుల్జా ప్రసాద్‌కు ఉత్తమ పంచాయతీ కార్యదర్శి పురస్కారాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. పురస్కారం అందుకోవడం పట్ల ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు.

# ఆదిభట్ల సర్కిల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆదిభట్ల – ప్రభాత సూర్యుడు భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాగన్నగూడ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బైరి సత్యనారాయణ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆదిభట్ల సర్కిల్ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఫీల్డ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.




# భక్తిశ్రద్ధలతో హనుమాన్ దీక్షలు

### –మార్మోగిన హనుమాన్ నామస్మరణ

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 ప్రభాత సూర్యుడు: పవిత్ర



శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ 60 మంది భక్తులు అర్ధ మండల దీక్షలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం 5 గంటల నుండి ఆలయ ప్రధాన అర్చకులు ఓజ్జల శిరీష్ శర్మ, వారణాసి శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, ఆంజనేయ స్వామికి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామ పూజ, అనంతరం దీక్ష పరులకు మాలాధారణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ రంగాణం కాషాయమయంతో జైశ్రీరామ్, జై హనుమాన్, నామస్మరణతో మారుమ్రోగింది. అనంతరం మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా దీక్ష కాలంలో స్వాములు పాటించవలసిన నియమనిబంధనలను భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుండ వెంకన్న, ధర్మపురి వెంకటేశ్వర్లు, పిన్న వివేక్, ఎక్కిరాల శ్రీనివాస్, నారాయణమూర్తి, మధు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, ఆగస్టు15 ప్రభాత సూర్యుడుమల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు కాలనీల్లో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. శ్రీ సాయి ఎన్‌క్లేవ్, విహారిక కాలనీ, సాయి హిల్స్, కార్ల్ అకాడమీ, ఇంద్రప్రస్థాన్, వెస్ట్ క్రాంతి కాలనీ, శ్రీ సాయి నగర్, ఓం విహార్, మారుతీనగర్, ఓల్డ్ 25వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జెండా వందన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆయా కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, అసోసియేషన్ సభ్యులు, డివిజన్ నాయకులు, కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బూరుగుపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రభాత సూర్యుడు – సిద్దిపేట అర్బన్ బూరుగుపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పద్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, బూరుగుపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు గ్రామ పంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిరణ్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# సంక్షేమం, అభివృద్ధిలో సిద్దిపేట జిల్లా ముందంజ

## రైతు భరోసా నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు.. భారీగా అభివృద్ధి పనులు
## ఎల్‌నినో నేపథ్యంలో ఆరుతడి పంటల వైపు రైతులు మళ్లాలి
## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్





**ప్రభాత సూర్యుడు సిద్దిపేట:**
సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ సిద్దిపేట జిల్లా ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ప్రజాపాలన, పారదర్శక పాలనలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్థాయి వరకు అవగాహన కల్పించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేసినట్లు తెలిపారు.

### రైతులకు భారీగా ఆర్థిక చేయూత

జిల్లాలో ప్రధానంగా సాగయ్యే వరి పంటకు అధిక నీటి అవసరం ఉన్నందున ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు. రైతు భరోసా పథకం కింద 3.25 లక్షల మంది రైతులకు ఎకరాకు రూ.6 వేల చొప్పున మొత్తం రూ.1,476 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రైతు బీమా కింద ఇప్పటివరకు 3,104 రైతు కుటుంబాలకు రూ.155 కోట్ల పరిహారం చెల్లించినట్లు వెల్లడించారు.

### నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం

మధ్య మానేరు నుంచి మల్లన్నసాగర్ వరకు అదనపు టీఎంసీ పనులను నాలుగు ప్యాకేజీలుగా విభజించి రూ.14,402 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. గౌరవెల్లి జలాశయం 8.230 టీఎంసీల సామర్థ్యంతో 1.06 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించగా, ప్రధాన కాలువల పనులు 56 శాతం పూర్తయ్యాయని చెప్పారు. గౌరవెల్లి -- గండిపల్లి ఎత్తిపోతల పనులు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

### ఆయిల్‌పామ్, పట్టు పరిశ్రమకు ప్రోత్సాహం

జిల్లాలో 15,820 ఎకరాల్లో 4,785 మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. 2026 -- 27లో 4 వేల ఎకరాల లక్ష్యానికి ఇప్పటికే 1,550 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు చెప్పారు. పట్టు పరిశ్రమలో తెలంగాణలో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, పట్టు రైతులకు సబ్సిడీ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

### ధాన్యం కొనుగోళ్లలో గణనీయమైన వృద్ధి

రబీ 2025--26 సీజన్‌లో జిల్లాలో 5,18,036 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని 1,17,683 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.1,228 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించినట్లు తెలిపారు. గత రబీతో పోలిస్తే 1,36,619 మెట్రిక్ టన్నుల మేర అధికంగా ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. అలాగే 2025 ఏప్రిల్ నుంచి ప్రతి నెల 6,652 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, జనవరి 2025 నుంచి ఇప్పటివరకు 48,838 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్లకు ఊతం

జిల్లాలో ఇప్పటివరకు 11,839 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 10,754 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ఇప్పటివరకు రూ.255.20 కోట్ల నిధులు చెల్లించినట్లు వెల్లడించారు. రెండో దశలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున మంజూరు చేసినట్లు చెప్పారు.

### మహిళా సంఘాలకు ప్రోత్సాహం

మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 24 ఆర్టీసీ బస్సుల కొనుగోలుకు రూ.6.90 కోట్లను మండల సమాఖ్యల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. జిల్లాలోని మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని విస్తృతంగా వినియోగించుకుంటున్నారని తెలిపారు.

### పట్టణాల అభివృద్ధికి భారీ నిధులు

సిద్దిపేట, గజ్వేల్ -- ప్రజ్ఞాపూర్, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మున్సిపాలిటీల పరిధిలో రహదారులు, డ్రైనేజీలు, పార్కులు, జంక్షన్లు, మినీ ట్యాంక్‌బండ్‌లు, వాణిజ్య సముదాయాలు తదితర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. సిద్దిపేటలో రూ.6.29 కోట్లతో భూగర్భ మురుగునీటి కాలువల నిర్మాణం, రూ.2.50 కోట్లతో జంక్షన్ డెవలప్‌మెంట్, లేక్ రిజువెనేషన్, పార్కుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.

### పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు

జిల్లాలో 646 సూక్ష్మ, చిన్న, సేవా రంగ పరిశ్రమలు రూ.290.80 కోట్ల పెట్టుబడితో స్థాపించబడి 19,688 మందికి ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్‌మేళాలు, టామ్‌కామ్ అవగాహన సదస్సులు నిర్వహించి 70 మందికి ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. విదేశీ ఉపాధి కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో 626 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు.

### భూగర్భ జలాలపై అప్రమత్తత

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో భూగర్భ జల మట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని మంత్రి కోరారు. జూలై 2026 నాటికి జిల్లా సగటు భూగర్భ జల మట్టం 12.97 మీటర్లుగా నమోదైందని, గత ఏడాదితో పోలిస్తే 0.89 మీటర్లు తగ్గిందని తెలిపారు. పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రతి 15 రోజులకు ఒకసారి భూగర్భ జలాల నివేదికను రూపొందిస్తున్నట్లు చెప్పారు.


### ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి

జలసిరి కార్యక్రమం ద్వారా ఇంటింటికీ ఇంకుడు గుంతలు, పంటకు పంట కుంటలు, ఊరూరా ఊట కుంటల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పర్యావరణహిత ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు, వైద్య, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. సిద్దిపేట జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

## కాన్వెంట్ హై స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జెండాను ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా**

**ప్రభాత సూర్యుడు:వేములవాడ :**





80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు మన స్వాతంత్ర్యశీ కోసం పోరాడిన అమర వీరులను గుర్తు చేసే విధంగా చిన్నారుల వేషధారణ అందర్నీ ఆకట్టుకుంది. చిన్నారులు చేతిలో జెండా పట్టుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై, స్వతంత్ర భారత్ కి జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి పాటలు పాడుతూ, దేశభక్తి పాటలపై నృత్యాలు చేస్తూ తమ దేశభక్తిని వెల్లడించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ నరాల దేవేందర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా దేశ సేవలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాజ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలలో గెలుచుకున్న బహుమతులను కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా, డైరెక్టర్ ఫసి, అడ్వైజర్ కృష్ణ చంద్, టీచర్స్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



**ప్రభాత సూర్యుడు:వేములవాడ:**
ఎందరో మహనీయుల త్యాగాలు, అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జె హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ లో శనివారంఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని విద్యార్థినీలు ఆలపించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా, నరసయ్య లు మాట్లాడుతూ.స్వాతంత్ర్య సమరంలో దేశం కోసం కుల, మత,వర్ణ తేడాలు లేకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన మహనీయుత్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.అమరవీరుల ఆశయ సాధన కోసం దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుతూ, సమగ్ర అభివృద్ధి, సంక్షేమం, స్వేచ్ఛ,సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలిపేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్క అమరవీరుడికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం పక్షాన ఘన నివాళులర్పించారు. దేశ ప్రగతిలో జర్నలిస్టులు కూడా బాధ్యతాయుత పాత్ర పోషిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యవర్గం, సభ్యులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి పీహెచ్సీ బెస్ట్ నర్సింగ్ ఆఫీసర్ గా మహేశ్వరీ

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అందుకున్న నర్సింగ్ ఆఫీసర్ మహేశ్వరి**

**ప్రభాత సూర్యుడు, బోయిన పల్లి :**



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బోయినపల్లి పీహెచ్సీకి చెందిన నర్సింగ్ ఆఫీసర్ ఎస్ మహేశ్వరి బెస్ట్ నర్సింగ్ ఆఫీసర్ గా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. బోయినపల్లి పిహెచ్సి కార్యాలయము నందు విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచినందుకుగాను అభినందిస్తూ ఈ ప్రశంసా పత్రాన్ని అందించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఉన్నారు. మహేశ్వరి ని రాజన్న సిరిసిల్ల డిహెచ్ఎంవో డాక్టర్ జి .ఏంజెల అల్ఫ్రెడ్ అభినందించారు . వారి చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం చాలా ఆనందంగా సంతోషంగా ఉంది అని మహేశ్వరి వ్యక్తం చేశారు ముమ్ముందు కూడా ఇలాగే పనిచేస్తూ విధులు నిర్వహిస్తూ ఉంటానని అన్నారు . మహేశ్వరి ప్రతిరోజు వేములవాడ నుండి బోయినపల్లి వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తూ ఉంటారు.

## ఆటో డ్రైవర్లకు ఎస్సై సాయిబాబు కీలక సూచనలు



**ప్రభాత సూర్యుడువర్ధన్నపేట:**
స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేటలోని డిసి తండా ఆటో యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరేశారు. అనంతరం ఆటో డ్రైవర్లతో మాట్లాడిన ఆయన ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ క్రమశిక్షణతో ఆటోలు నడపాలని సూచించారు. రహదారి నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సాయిబాబు సూచించినట్లు తెలిపారు.

## డిసి తండా ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా బానోతు రవి

**ఉపాధ్యక్షుడిగా ఆంగోతు రమేష్**
**క్యాషియర్‌గా సపవట్ హుస్సేన్ నాయక్ ఎన్నిక**

**ప్రభాత సూర్యుధువర్ధన్నపేట:**



వర్ధన్నపేటలోని డిసి తండా ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా బానోతు రవి, ఉపాధ్యక్షుడిగా ఆంగోతు రమేష్, క్యాషియర్‌గా సపవట్ హుస్సేన్ నాయక్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మాలోతు సుమన్ నాయక్, నాయక్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. అలాగే సపవట్ వెంకన్న నాయక్, గుగులోతు మొగిలి, భూక్య గోరా, సపవట్ మంగ్య, చందు, శీను తదితర ఆటో డ్రైవర్లు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. యూనియన్ సభ్యుల సంక్షేమం, ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, ఐక్యతను కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు




# ప్రేమ, పెళ్లి పై రేఖ సంచలన వ్యాఖ్యలు!

బాలీవుడ్ లెజెండరీ నటి, ఎవర్ గ్రీన్ బ్యూటీ రేఖ అద్భుతమైన నటనతోనే కాదు జీవిత అనుభవాలతో, విభిన్నమైన తత్వంతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. బాలీవుడ్ లెజెండరీ నటి, ఎవర్ గ్రీన్ బ్యూటీ రేఖ అద్భుతమైన నటనతోనే కాదు జీవిత అనుభవాలతో, విభిన్నమైన తత్వంతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా రేఖ ప్రేమ ..వివాహ వ్యవస్థపై వ్యక్తం చేసిన ఆసక్తికర భావాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమాజం ఎన్నో ఏళ్లుగా అనుసరిస్తున్న సంప్రదాయ భావనలకు భిన్నంగా ప్రేమ , శాశ్వత బంధంపై ఆమె చెప్పిన మాటలు సినీ వర్గాలను, ప్రేక్షకులను ఎంతగానో ఆలోచింప జేస్తున్నాయి. ఓ



సందర్భంలో ప్రేమ గురించి మాట్లాడుతూ తాను సోల్ మేట్స్ (ఆత్మ బంధువులు) మీద, శాశ్వతమైన ప్రేమ మీద అపారమైన నమ్మకం ఉంచానని రేఖ స్పష్టం చేశారు. కానీ అదే సమయంలో సాంప్రదాయబద్ధమైన శాశ్వతమైన వివాహం అనే భావనపై తనకు భిన్నమైన అభిప్రాయం ఉందని పేర్కొన్నారు. పెళ్లి అనే బంధం కంటే ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే మానసిక అనుబంధం, ఆత్మీయతే నిజమైన ప్రేమకు అసలైన అర్థమని చెప్పకనే చెప్పారు. సమాజంలో చాలామంది పెళ్లిని శాశ్వత బంధంగా భావిస్తారని కానీ బంధాలు కేవలం కాగితాలపై సంతకాలతో లేదా చట్టపరమైన నిబంధనలతో ముడిపడి ఉండవని రేఖ అభిప్రాయపడ్డారు. ప్రేమ అనేది ఎవరికీ బందీ కాదని అది స్వచ్ఛమైన భావన అని పేర్కొన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకునే ఆత్మల కలయికే నిజమైన బంధమని, దానిని ఏ బంధనాలతోనూ కట్టేయలేమని తనదైన శైలిలో వివరించారు. రేఖ వ్యక్తిగత జీవితం ఎన్నో ఒడిదుడుకులతో, విషాదాలతో ముడిపడి ఉందనే సంగతి తెలిసిందే. ఆమె జీవితంలో ఎదుర్కొన్న అనుభవాల సారాంశమే ఈ పరిణతి చెందిన ఆలోచనలకు కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సమాజం ఏమనుకుంటుందనే దానికంటే? తన అంతరార్థానికి, మనస్సాక్షికి తగినట్లుగా జీవించడమే గొప్ప విషయమని రేఖ జీవితం నిరూపించింది. ఈ తరానికి చెందిన యువత ప్రేమను తాత్కాలిక ఆకర్షణగా చూస్తున్న తరుణంలో రేఖ చెప్పిన మాటలు ప్రేమ లోని లోతును తెలియజేస్తున్నాయి. ప్రేమలో నిజాయితీ, అంకితభావం ఉండాలే తప్ప, అది ఏ బంధనంలోనూ ఇరుక్కోకూడదనే రేఖ భావన నేటి ఆధునిక యువత ఆలోచనా విధానానికి అద్దం పడుతోంది. ఎవరికైనా స్వేచ్ఛనిస్తూనే ప్రేమను పంచడం ఎలాగో ఆమె మాటలు నేర్పుతాయి. మొత్తంగా రేఖ అందించిన ప్రేమ సందేశం ఒక సినీ తార చెప్పిన మాటలా కాకుండా జీవితాన్ని దగ్గరగా చూసిన ఒక అనుభవజ్ఞురాలి తత్వశాస్త్రంగా నిలిచింది. సమాజంలోని సంప్రదాయ భావనలను ప్రశ్నిస్తూ మనిషి అంతరత్మను తాకేలా చెప్పిన సూత్రాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.

## 48 గంటల్లో మ్యాజిక్:

## రాగ ఆఫ్ రివెంజ్ వెనుక అసలు కథ!

సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ అద్భుతమైన ట్యూన్‌లతో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటారు. తాజాగా ఆయన కంపోజ్ చేసిన రాగ ఆఫ్ రివెంజ్ నేపథ్య సంగీతం సినిమా ప్రియులను, విమర్శకులను విపరీతంగా ఆకట్టుకుంది. సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ అద్భుతమైన ట్యూన్‌లతో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటారు. తాజాగా ఆయన కంపోజ్ చేసిన రాగ ఆఫ్ రివెంజ్ నేపథ్య సంగీతం సినిమా ప్రియులను, విమర్శకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ పాపులర్ ట్రాక్ చుట్టూ ఉన్న ఆసక్తికరమైన విషయాలను సంగీత దర్శకుడు అనిరుధ్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ



మ్యాజికల్ ట్రాక్‌ను సినిమా కోసం ఎంతో కాలం ప్లాన్ చేయలేదని, కేవలం రెండు రోజుల్లోనే దీనిని పూర్తి చేశానని వెల్లడించారు. ఈ పాటను.. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను సినిమా కోసం ప్రత్యేకంగా చాలా రోజుల ముందే రూపొందించిన ట్రాక్ కాదట. ప్రతిష్టాత్మక కేన్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై సినిమాను ప్రదర్శించడానికి సిద్ధం చేసిన ప్రత్యేక ట్రైలర్ నిమిత్తం దీనిని అత్యవసరంగా కంపోజ్ చేసినట్లు తెలిపారు. అనుకున్న సమయానికి ట్రైలర్ లాంఛ్ చేయడానికి పకడ్బందీ ఏర్పాట్లు జరగాల్సి ఉండగా సరిగ్గా ఆ గడువులోపు మ్యూజిక్ అందించాల్సిన పెద్ద బాధ్యత అనిరుథ్‌పై పడింది. దీంతో ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగిన అనిరుధ్ 48 గంటల వ్యవధిలోనే అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని కంపోజ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అంత తక్కువ సమయంలో సిద్ధం చేసినప్పటికీ ఆ ట్యూన్ ఇచ్చిన ఎనర్జీ ..ఎమోషన్ కేన్ ఫెస్టివల్‌లో సినిమాపై అంచనాలను ఒక్కసారిగా తారాస్థాయికి చేర్చాయి. అత్యంత ఒత్తిడితో కూడిన సమయంలోనూ అసాధారణ క్రియేటివిటీతో అనిరుధ్ సృష్టించిన మ్యాజిక్ ఆయన ప్రతిభకు మరో నిదర్శనంగా నిలిచింది. సినిమా రంగంలో ఇలాంటి అకస్మాత్తుగా వచ్చే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పనిచేయడంలో అనిరుధ్ ఎప్పుడూ ముందుంటారని మరోసారి రుజువైంది. సాధారణంగా సినిమాలోని ప్రధాన పాటలు లేదా నేపథ్య సంగీతం తయారవడానికి వారాల తరబడి సమయం పడుతుంది. కానీ రెండు రోజుల్లోనే అంతర్జాతీయ వేదికను మెప్పించే స్థాయి మ్యూజిక్ ఇవ్వడం సాధారణ విషయం కాదు. ఈ ప్రత్యేకమైన అనుభవం తనలోని సృజనాత్మకతను మరింత మెరుగుపరిచిందని అనిరుధ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారురాగ ఆఫ్ రివెంజ్ ట్రాక్ సాధించిన అద్భుతమైన స్పందన చూశాక సినిమా ప్రధాన చిత్రంలో కూడా దీనికి తగిన ప్రత్యేక ప్రాధాన్యత లభించిందని తెలుస్తోంది. కేన్స్ వేదికపై ప్రదర్శితమైన ట్రైలర్ .. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చూసిన అంతర్జాతీయ సినీ విమర్శకులు సైతం అనిరుధ్ పనితీరును అభినందించకుండా ఉండలేకపోయారు. ఒక భారతీయ సంగీత దర్శకుడు గ్లోబల్ లెవెల్‌లో ఇలా ప్రశంసలు అందుకోవడం చిత్ర పరిశ్రమకు కూడా ఎంతో గర్వకారణంగా మారింది. అనిరుధ్ 48 గంటల్లో సృష్టించిన మ్యాజిక్ మ్యూజిక్ ఇండస్ట్రీలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. తీవ్రమైన డెడ్‌లైన్స్ .. పని ఒత్తిడిని సైతం అద్భుతమైన అవకాశంగా మలచుకుని తనదైన బాణీతో శ్రోతలను కట్టిపడేసే అనిరుద్ ప్రతిభే ఈ విజయానికి అసలు సిసలైన కారణం. భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని గ్లోబల్ ప్రాజెక్టులతో ఆయన మరింత పేరు తెచ్చుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు

## విశాల్‌కు మరో షాక్..

## 'మకుటం'తో మరో ఎదురుదెబ్బ..!




కోలీవుడ్ సూపర్‌స్టార్లు రజినీకాంత్, కమల్ హాసన్ తర్వాత తెలుగులో తనకంటూ ఒక సొంత మార్కెట్‌ను, క్రేజ్‌ను ఏర్పరచుకున్న తమిళ హీరో విశాల్. ఈ యాక్షన్ హీరో చిత్రాలకు ఒకప్పుడు ఆంధ్రా, తెలంగాణల్లో కూడా భారీ ఓపెనింగ్స్ వచ్చేవి. అయితే గత కొంతకాలంగా వరుస డిజాస్టర్లు పడటంతో ఆయన తెలుగు మార్కెట్ తీవ్రంగా దెబ్బతింది. ఈ క్రమంలోనే విశాల్ మెగాఫోన్ పట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'మకుటం' తాజాగా థియేటర్లలోకి వచ్చింది. అయితే ఈ సినిమా విశాల్ ఆశలపై నీళ్లు చల్లింది. తొలిరోజే తీవ్ర నెగిటివ్ టాక్‌ను మూటగట్టుకున్న ఈ మూవీ డిజాస్టర్ దిశగా పయనిస్తోంది. తమిళంలోనూ ఓపెనింగ్స్ దారుణంగా ఉండగా, తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో ప్రేక్షకులు లేక షోలు కూడా రద్దయ్యే పరిస్థితి నెలకొంది. ప్రమోషన్లు లోపించడం, సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' పోటీగా ఉండటం ఈ సినిమాకు పెద్ద మైనస్‌గా మారింది. కథనం బలహీనంగా ఉండటం, విశాల్ దర్శకత్వ ప్రతిభపై తీవ్ర విమర్శలు రావడంతో థియేటర్లకు జనాలు కరువయ్యారు. ఒకప్పుడు తిరుగులేని మార్కెట్ ఉన్న విశాల్, ఇప్పుడు మినిమమ్ ఓపెనింగ్స్ కూడా రాబట్టలేకపోవడం సినీ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## 'శనార్తి' కోసం చేతులు కలిపిన అఖిల్ రాజ్-నాగదుర్గ

ఇటీవల 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు అఖిల్ రాజ్ తాజాగా 'శనార్తి' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కనున్న కొత్త చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని దర్శకుడు సంపత్ నందికి చెందిన 'సంపత్ నంది టీమ్‌వర్క్స్' మరియు కె.వి. శ్రీధర్ రెడ్డికి చెందిన 'శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్' సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రతిష్టాత్మక 'ఆదిత్య మూవీస్' సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రం ద్వారా సంపత్ నంది శిష్యుడు రాజ్ గణేష్ ఉప్పునూటి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు.




రామానాయుడు స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన ఈ పల్లెటూరి నేపథ్య చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల కలబోతగా రూపొందుతున్న ఈ చిత్రం నుండి తాజాగా విడుదలైన టైటిల్ పోస్టర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. 'శనార్తి' టైటిల్‌కు తగినట్లుగానే, పసుపు, ఎరుపు రంగులు, గాజులు మరియు కంకణాలతో కూడిన రెండు చేతులు జోడించి ఉన్న విజువల్స్ తెలంగాణ మట్టి వాసనను ప్రతిబింబిస్తున్నాయి. ఈ సినిమాలో తెలంగాణ జానపద పాటలతో మంచి ప్రజాదరణ పొందిన నాగదుర్గ హీరోయిన్‌గా నటిస్తోంది. ఓదెల ఫ్రాంచైజ్ వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన సంపత్ నంది మద్దతు ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే మంచి అంచనాలు నెలకొన్నాయి.

## రవితేజ ఇరుముడి ట్రైలర్ రిలీజ్.. ఎలా ఉందంటే? ఈ


నేపథ్యంలోనే ఎలాగైనా మంచి సక్సెస్ అందుకోవాలని చూస్తున్న రవితేజ ఏకంగా జానర్ మార్చి 'ఇరుముడి' అనే టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆగస్టు 21న ఈ సినిమా విడుదల కాబోతోంది. మాస్ మహారాజా రవితేజ గత కొంతకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు.. చివరిగా ఆయన నటించిన మాస్ జాతర, భర్త మహాశయులకు విజ్ఞప్తి ఈ రెండు చిత్రాలు కూడా ఆయనకు పెద్దగా విజయాన్ని అందించలేదు. దీంతో ఆయన ఖాతాలో హిట్ అనివార్యమైంది. ఈ నేపథ్యంలోనే ఎలాగైనా మంచి సక్సెస్ అందుకోవాలని చూస్తున్న రవితేజ ఏకంగా జానర్ మార్చి 'ఇరుముడి' అనే టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆగస్టు 21న ఈ సినిమా విడుదల కాబోతోంది. ఇరుముడి ట్రైలర్ రిలీజ్.. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం అప్పుడే ప్రమోషనల్ కార్యక్రమాలు మొదలుపెట్టింది. పైగా సినిమా నుండి ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి రెస్పాండ్ లభించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. అయ్యప్ప మాలలో ప్రేక్షకులకు ఈసారి మంచి వినోదాన్ని పంచడానికి సిద్ధమైన రవితేజ.. ఈ ట్రైలర్ తో సినిమాపై అంచనాలు పెంచేశారు. తాజాగా విడుదల చేసిన ట్రైలర్లో భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ మేళవింపుగా దీనిని తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ట్రైలర్ ఎలా ఉందంటే? ఇరుముడి అఫీషియల్ ట్రైలర్ విషయానికి వస్తే.. రవితేజ కూతురు పాత్రలో నటిస్తున్న చిన్నారి తన స్కూల్ స్టూడెంట్స్ తో కలిసి సైకిల్ మీదుగా వస్తూ ఒక్కసారిగా కింద పడిపోతుంది. కట్ చేస్తే అటు రవితేజ మద్యం సేవించడానికి తన గ్యాంగ్ తో మీట్ అవుతాడు. "మందు తాగకపోతే క్షణం ఉండలేవు.. 41 రోజులు ఎలా ఉంటావు" అంటూ రవితేజ స్నేహితులు ఆయనను అడగగా.. నా కూతురు మణెమ్మ కోసం అంటూ తన కూతురిపై ఉన్న ప్రేమను చూపిస్తారు. అలా తండ్రి కూతురు మధ్య చక్కటి అనుబంధాన్ని చూపించారు. ఇక తన కూతురితో.." ఊర్లో కానీ ఊరి బయట కానీ.మీ స్కూల్లో కానీ.. స్కూల్ బయట కానీ.. చూసింది చూసినట్టు చెప్పేయాలి" అని రవితేజ తన కూతురితో చెబుతారు. అనుకోకుండా స్కూల్లో ఒక చిన్నారి ఉరి వేసుకుని చనిపోతుంది. ఆ తర్వాత వరుసగా చిన్నారుల మృతదేహాలు లభ్యమవుతూ ఉంటాయి. ఇక తన కూతురి జోలికి రావాలనుకున్న వారికి ఎలా బుద్ధి చెప్పాడు? ముఖ్యంగా మాల వేసిన తర్వాత రౌడీలు రవితేజ పై దాడి చేసినప్పుడు ఎలా దాని నుంచి తప్పించుకున్నారు? అసలు వరుస మరణాలకి గల కారణం ఏంటి? ఇలా తదితర అంశాల మేళవింపే ఈ ఇరుముడి. మొత్తానికైతే కాస్త క్యూరియాసిటీతో సినిమాపై అంచనాలు పెంచేసిన ఈ ట్రైలర్ ప్రేక్షకులను ఏ విధంగా ఆకట్టుకుంటుందో చూడాలి. ఇరుముడి సినిమా విషయానికి వస్తే జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహించారు . ప్రియా భవాని శంకర్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇకపోతే ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన మల్లెపూల పల్లకి తోపాటు మరికొన్ని అయ్యప్ప స్వామి పాటలు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి.




# "నా మాటలను వక్రీకరించారు!"

# అనసూయ ఫైర్... క్లారిటీ వైరల్!

ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ 'జై శ్రీరామ్' నినాదంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ 'జై శ్రీరామ్' నినాదంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆమె కామెంట్స్‌పై హిందూ సంఘాలు, నెటిజన్లు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయడంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున రచ్చ జరిగింది. ఈ వివాదం తీవ్రరూపం దాల్చడంతో అనసూయ స్పందిస్తూ మరో వీడియో, పోస్ట్‌ను షేర్ చేశారు. తన మాటలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి తప్పుగా ప్రచారం చేస్తున్నారంటూ ఘాటుగా క్లారిటీ ఇచ్చారు. ఆ వివరాలు ఇలా వున్నాయి.. అసలు వివాదం ఏమిటి?: ఇటీవల అనసూయ మాట్లాడుతూ, 'జై శ్రీరామ్' నినాదం చేసే కొందరి వైఖరిని ప్రశ్నించారు. జై శ్రీరామ్ అనేవాళ్లలో కొందరు దొంగలు ఉన్నారని, ఆ నినాదం ముసుగులో దాడులకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. ఇక నినాదాలు చేయడం కంటే వ్యక్తుల ప్రవర్తనే ముఖ్యమని, సనాతన ధర్మం పేరుతో అక్రమాలకు పాల్పడటం సరికాదని ఆమె అనడం సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. హిందూ సంఘాల ఆగ్రహం.. అనసూయ కౌంటర్: అనసూయ చేసిన వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, పలువురు నెటిజన్లు తీవ్ర అభ్యంతరం తెలిపారు. హిందువులను, వారి నమ్మకాలను దూషించడం కొందరికి ఫ్యాషన్‌గా మారిందంటూ ఆమెపై మండిపడ్డారు. ఇక దీనిపై తిరిగి స్పందించిన అనసూయ, తాను చేసిన కామెంట్ల తర్వాత దొంగలంతా ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారంటూ కామెంట్ చేయడం వివాదాన్ని మరింత రాజేసింది. నేనొక హిందూ సనాతనిని: అనసూయ క్లారిటీ: పరిస్థితి దారితప్పడంతో అనసూయ సోషల్ మీడియా వేదికగా పూర్తి వివరణ ఇచ్చారు. "నేను నిజమైన సనాతన హిందువిని, హనుమంతుడిపై నాకు అపార భక్తి ఉంది" నా పెద్ద కొడుకుకు కూడా హనుమంతుడి పేరే పెట్టుకున్నాను. నా మతం అంటే నాకు ఎంతో గౌరవం. సమాజంలో ఎక్కడైనా అన్యాయం లేదా తప్పు జరిగినప్పుడు మౌనంగా ఉండటం నా స్వభావం కాకే మాట్లాడాను" అని స్పష్టం చేశారు. ఎడిటెడ్ వీడియోలను నమ్మవద్దని విజ్ఞప్తి: సైన్స్ ఫిక్షన్ ఒ టైమ్ ట్రావెల్ మ్యాజిక్! తాను ఏ సందర్భంలో, ఏ ఉద్దేశంతో మాట్లాడానో ఆ అసలు విషయాన్ని పక్కన పెట్టి, కేవలం తనను విమర్శించడమే లక్ష్యంగా కొందరు హాఫ్ స్టేట్‌మెంట్స్, ఎడిటెడ్ క్లిప్స్‌ను వైరల్ చేస్తున్నారని అనసూయ వాపోయారు. తనపై నమ్మకం ఉన్న అభిమానులు, ప్రేక్షకులు ఇలాంటి తప్పుడు ప్రచారాల వలలో పడకూడదని, తన మాటల వెనుక ఉన్న నిజమైన ఉద్దేశాన్ని అర్థం చేసుకోవాలని కోరారు.



మొత్తానికి అనసూయ భరద్వాజ్ 'జై శ్రీరామ్' వివాదంపై ఇచ్చిన సుదీర్ఘ క్లారిటీతో సోషల్ మీడియాలో మరోసారి చర్చ మొదలైంది. తాను సనాతన ధర్మానికి వ్యతిరేకిని కానని, కేవలం ధర్మం ముసుగులో తప్పులు చేసేవారిని మాత్రమే ప్రశ్నించానని ఆమె వివరణ ఇచ్చారు. అయితే ఈ క్లారిటీతో అయినా వివాదం సర్దుమణుగుతుందో లేదో చూడాలి.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555